



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

సోమవారం | 26 మే 2025






## పేదల ఆరోగ్యానికి 'సీఎంఆర్ఎఫ్'తో భరోసా

### పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

### పొగాకు రైతు సమస్యలపై వైసిపి దిగజారుడు రాజకీయాలు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: సీఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 49 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి మా ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత అన్నారు. 70 ఏళ్ళు దాటిన వారికి పిఎంజేఏవై కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామన్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడ్డారని, నాడు జగన్‌కు పొగాకు రైతుల సమస్యలు కనపడలేదా పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు.



## అంకాళమ్మ తిరునాళ్ళలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో నిర్వహించిన అంకాళమ్మ తిరునాళ్ల లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు, నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ఓబుల్‌రెడ్డి, బలగాని నరసింహులు, రామచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పర్చూరు-ఇంకొల్లు రోడ్డుకు మహర్దశ

- ♦ భారీగా నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- ♦ రూ.23.88 కోట్లు విడుదల చేసిన కూటమి సర్కార్
- ♦ వైకాపా నేతల దుర్బుద్ధితో నాలుగేళ్లుగా ప్రజలకు నరకం
- ♦ వైకాపా పాలనలో చేతులెత్తేసిన గుత్తేదారుడు
- ♦ గత వైకాపా తీరుతో నిలిచిన రోడ్డు నిర్మాణం
- ♦ రోడ్డు దుస్థితిని ఆర్అండ్‌బి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి
- ♦ శరవేగంగా పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం
- ♦ 28న రోడ్డు పనుల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు- ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఇప్పటివరకు ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమస్యను ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు కూటమి సర్కారు రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కూటమి సర్కారు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు మంజూరు చేసింది. నిధులు విడుదల చేస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చూపిన చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అర్ధాంతరంగా ఆగిన పనులు**

వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అప్పటి వైకాపా నేత అక్రమ వ్యవహారంతోనే పనులు ఆగాయంటూ ఆ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి బహిరంగంగా గళం ఎత్తడమే సాక్షిభూతంగా నిలుస్తుంది. గత వైకాపా పాలన ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రహదారులన్నీ అస్తవ్యస్తం





గా మారాయి. రోడ్డు లేక జనజీవనం స్తంభించిన దాఖలాలు ఉన్నాయి. ఇదే పరిస్థితి పర్చూరు ఇంకొల్లు ప్రధాన రహదారి మద్రాస్ రోడ్డు నెలకొంది.

**ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి**

పర్చూరు ఇంకొల్లు ఓల్డ్ మద్రాస్ రోడ్డు పెండింగ్ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రహదారి దుస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాహనదారుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు పరిస్థితిని ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వివరించారు. రోడ్డు పనులు ప్రారంభించేలా పలుమార్లు మంత్రిని కలిసి సమస్య తీవ్రతను మంత్రి దృష్టికి వివరించారు. రోడ్డు స్థితిగతులపై ఫోటోలు వీడియోలను సైతం మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ 23.88 కోట్లు విడుదల చేయించారు.

**28న రోడ్డు పనులకు శంకుస్థాపన**

ఇంకొల్లు పర్చూరు రహదారి నిర్మాణానికి ఈనెల 28న శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సరైన రహదారి లేక ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం శరవేగంగా చేపట్టాలని సూచించారు. తన విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పవన్‌కల్యాణ్‌పై కుట్రలు మానుకోండి

- వైసిపి ముసుగులో కొందరు నీచ రాజకీయాలు
- ఇండస్ట్రీలో ఆ నలుగురు తీరు మార్చుకోవాలి
- ప్రజల మనిషి పవన్‌కల్యాణ్, అసత్య ప్రచారాలు పద్ధతి కాదు
- మీడియాతో ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ హితవు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసిపి ముసుగులో కొందరు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కుట్రలు చేస్తున్నారని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, లైవ్ స్టాక్ సొసైటి ఛైర్మన్ షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల్లో ఆయనపై ఉన్న అభిమాన్ని ఎవ్వరూ చెరపలేరని ఆదివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హెచ్చరిచారు. వైసిపి ముసుగులో కొందరూ పవన్ కల్యాణ్‌పై కుట్రలు పన్నుతున్నారు. ఇండస్ట్రీలో ఆ నలుగురు తీరు మార్చుకోవాలని సూచించారు. చిరంజీవి, పవన్ కల్యాణ్ ఇండస్ట్రీకి ఎంతో చేశారు. అలాంటి వ్యక్తులపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆటంకపరచాలనే ఓ దురుద్దేశంతో ఇండస్ట్రీలో ఆ నలుగరు బంద్ చేపట్టాలని ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. బిజేపిలో ఉన్న చిట్టిబాబు నోటికి ఏదొస్తే అది మాట్లాడటం సరికాదన్నారు. పేర్ని నాని అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ అన్న ఆటలను



వక్రీకరించి మాట్లాడారు. ప్రజలంతా గమనిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలే వైసిపికి మళ్లీ బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఇలాంటి నీచ రాజకీయాలు, కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. లేదంటే మళ్లీ వైసిపి ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, కల్యాణ్ ముత్యాల, తదితరులు ఉన్నారు.

# వికిక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రీ ఖరీఫ్ క్యాంపెయిన్





దర్శి, మేజర్‌న్యూస్: కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దేశ రైతాంగానికి సాగు సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అవసరమైన సమాచారాన్ని శాస్త్రవేత్తల ద్వారా తెలియజేసి వారి చైతన్యవంతం చేయాలనే సంకల్పంతో విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రీ-ఖరీఫ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆయ రాష్ట్రాలలోని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని నిర్దేశించారు. అందువలన దర్శి, కృషి విజ్ఞాన కేంద్రం, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు -ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్ శాస్త్రవేత్తలతో సంయుక్తంగా ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారుల సమన్వయంతో జిల్లాలో నిర్దేశించబడిన గ్రామాలలో ఈనెల 29వ తేది నుండి జూన్ 12వ తేది వరకు పర్యటించి రైతులను భూమి-భూసార పరీక్ష, నీరు-నీటి పరీక్షల ప్రాముఖ్యత, సాగు మెళకువలు, పంటల ఎం పిక, అధికదిగుబడినిచే రకాలు, యాంత్రీకరణ సౌలభ్యం, పంటల యాజమాన్యం, సస్య రక్షణ, పోషక యజమాన్యం, పాడి-పశువల యాజమా న్యం-మెళకువలు, కేంద్ర, రాష్ట్ర పథకాలు మొదలకు గ్రామ స్థాయిలో రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన్ని తెలియజేసి వారి ఖరీఫ్‌కు సాగుకు సన్నద్ధంగా తయారవ్వటానికి రైతులకు అవగాహన కల్పించబోతున్నారని దర్శి, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ తెలియజేశారు. జిల్లాలోని రైతులు విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ (ప్రీ-ఖరీఫ్ క్యాంపెయిన్)లో పాల్గొనాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు రూ 8 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.వేమూరు నియోజక వర్గంలోని వేమూరు, అమృతలూరు, చుండూరు,కొల్లూరు,భట్టిప్రోలు మండలాలకు చెందిన 19 మంది అనారోగ్య సమస్యల తో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేఇంచుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో మొత్తం 19 మంది లబ్ధిదారులకు రూ 7,98,613 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు ఆదివారం అందించారు.

## దేవుని గురించి చిన్ననాటి నుండే తెలుసుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల బాలికలు చిన్న వయసు నుండే దేవుని గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పాస్టర్ బి బాబురావు తెలియజేశారు.స్థానిక సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభమైన విబిఎస్ శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిశాయి.ఈ సందర్భంగా విబిఎస్ విద్యార్థులకు ఏసుక్రీస్తు గురించిన అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.విద్యార్థుల నడవడిక,బైబిల్ పట్టణం వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ అందించారు.వారం రోజులు పాటు జరిగిన విబిఎస్ శిక్షణా తరగతుల్లో 230 మంది విద్యార్థులు హాజరు కాగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్లతోపాటు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విబిఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ దొ ప్పలపూడి జ్యోతి బాబు, సాల్వేషన్ ఆర్మీ యూత్ సభ్యులు,గృహ సమితి మహిళలు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు.

## మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, నారపుశెట్టి పిచ్చయ్యకి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నీటిసంగం అధ్యక్షులు ఎలుగొండరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నారపుశెట్టి మధు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, పసుపుగళ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, తెలుగు యువత నాయకులు గుర్రం బాలకృష్ణ, కల్లూరి సుబ్బు, వెంకట నారాయణ, నాగం సుబ్బారావు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్ర మైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. వేసవి సెలవులు పెండ్లిముహుర్తాల సందర్భంగా దేవస్థానంనకు భక్తులు తండోపతం డాలుగా తరలిరాగా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారా యణ, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు వాకా ఆదినారాయణ కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ యూనియన్ శిక్షణా తరగతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్స్ యూనియన్ గిద్దలూరు ఏరియా విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్.కె.నూర్జహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన పాల్గొని మాట్లాడుతూ జూన్ 7, 8 తేదీలలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను, ఆశ వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకో గలుగుతామని అన్నారు. ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఆశా వర్కర్‌కు పెన్షన్ అమలు చేయాలని, ఖాళీ ఆశ వర్కర్స్ పోస్టులను రాజకీయాలతో సంబంధం లేకుండా భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశా వర్కర్స్‌కు అమలు చేయాలని, గత ప్రభుత్వంలో చేసుకున్న ఒప్పందాలకు జీవోలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పి.అంజలి, కుమారి, రాజమణి, డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## యోగ శిక్షణా తరగతులు ప్రారంభం

దర్శి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగశిక్షణా తరగతులు దర్శి పల్లెవనం పార్క్‌లో ఆదివారం ప్రారంభించారు. శిక్షణా తరగతులు వచ్చే నెల జూన్ 21 వరకు నిర్వహించబడునని, పురప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవాలని దర్శి మున్సిపల్ కమీషనర్ ఎం.మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ ట్రైనర్ గొర్రెపాటి వేణు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో ముందుండాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు క్యారం బోర్డ్ చదరంగం స్నేక్ చాట్ ఆటలు ఆడించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి.రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి, కాలాన్ని వృధా చేయకుండా వినియోగించుకుటారో వారు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్న కుమారి, యువ ప్రగతి పథం వ్యవస్థాపకులు ఎస్.డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## చీరలవిక్రయం ద్వారా ఆలయానికి అధిక ఆదాయం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారికి భక్తుల సమర్పించిన చీరలు ఈనెల 25వ తారీకు ఆదివారం ఉదయం 11 గంటల దగ్గర నుంచి బహిరంగవేలం పాట నిర్వహించగా ఆసక్తి కల భక్తులు అనేక మంది చీరల విక్రయంలో పాల్గొన్నారనీ 325 చీరలు అమ్మకం జరుపగా 66,900 ఆదాయము లభించినదని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# మునగలవారిపల్లెలో వైభవంగా సీతారాముల కళ్యాణం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్లపల్లె పంచాయతీ మునగలవారిపల్లె గ్రామంలో ఆదివారం జరిగిన సీతారామలక్ష్మణ కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉభయ దాతలచే దేవస్థానంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో స్వామివార్లకు వేదపండితులు ప్రత్యేక పూజలుచేసి కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవం నందు కదిరిపార్థసారథి పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులు స్వామివారి పట్టువస్త్రంతో పార్థసారథిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉభయదాతలను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంత రం భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, గ్రామ పెద్దలు, ఉభయదాతలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యం: జెవివి రాష్ట్ర నాయకులు మురళీధర్



పొదిలి, మేజర్‌న్యూస్: గత 37 సంవత్సరాలుగా శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్న జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని ఉపాధ్యాయులు, డాక్టర్లు లాయర్లు,ఇంజనీర్లు, విద్యావంతులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి మురళీధర్ కోరారు. జెవివి జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం పొదిలి ఎన్జీవో హెూం లో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు మురళీధర్ మాట్లాడుతూ 28,ఫిబ్రవరి1988న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మూఢనమ్మకాల నిర్మూలన కోసం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, అందరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కల్పించబడాలని ఆశయాల కోసం జె వి వి ఏర్పడిందని ఆయన తెలిపారు.సైన్స్ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని, ప్రపంచ శాంతి కోసం దేశాధినేతలు కృషి చేయాలని అన్నారు.జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వి.మాల కొండారెడ్డి, పి.స్వరూపరెడ్డి లు మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక, సామాజిక తదితర అన్ని సమస్యలకు సైన్స్ మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారం చూపగలదనీ,కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సైన్స్‌కు, పరిశోధనలకు, సామాజిక శాస్త్రాల అధ్యయనానికి తగినన్ని నిధులు కేటాయించి ప్రోత్సా హించాలని కోరారు.రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ యు.భాస్కర్, షేక్ బషీరు రున్నీసా బేగంలు మాట్లాడుతూ సామాజిక స్పృహను,దేశభక్తిని పెంపొందిం చేందుకు జెవివి కృషి చేస్తున్నదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల అభిరుచులను గమనించి వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ జూలై 15లోగా అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కాంపెయిన్ పూర్తి చేసి, ఆయా మండలాల మహాసభలు జూలై నెలలోగా నిర్వహించుకో వాలనీ, జిల్లా మహాసభలు ఆగస్టు 9వ తేదీన గిద్దలూరులో నిర్వహించాలని జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు.జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యు.వెంకట్రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి దేవ ప్రసాద్ యస్.యం.డి.రఫీ, జి. శ్రీనివాసరెడ్డి,ఏ. విశ్వరూపం, వి. వెంకటేశ్వర్లు,యస్.వి.రంగారెడ్డి,శంకర్ పొదిలి కొనకనమిట్ల అధ్యక్షులు గోనే శ్రీనివాసులు జే వెంకటేశ్వర్లు ఆంజనేయ చౌదరి, కే.యల మందరెడ్డి, కరీముల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మతల్లి దేవస్థానంలో కదిరి పార్థసారథి పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన సిఎస్‌పురం పట్టణంలోని శ్రీగంగమ్మతల్లి దేవ స్థానం ఉత్సవాల సందర్భంగా ఆది వారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం గంగమ్మ తల్లి దేవస్థానం కమిటీ ప్రతినిధులు కదిరిపార్థసారథిని దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, మాజీ సర్పంచులు నన్నసాని యయ్యాద్రి, పులిమి ఆదినారాయణ, కుక్కల తిరపతయ్య, మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు), లాయర్ శ్రీను, నన్నసాని గుంటయ్య, దిబ్బమడుగు రమణయ్య బ్రదర్స్, చినవెంకటయ్య, లక్ష్మయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, దేవస్థానం కమిటీ పెద్దలు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు కిందపడి యువకుడు మృతి



పొదిలి, మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సు క్రిందపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే కొనకనమిట్ల మండలం బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన మెట్టు మాధవరెడ్డి(32) ఆర్టీసీ డిపో నుండి బయటకు వస్తున్న క్రమంలో మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీబస్సు ఢీకొట్టింది. ఈప్రమాదంలో మాధవరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రమాదం జరిగిన సంఘటనను తెలుసుకున్న పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కార్మికుల సమస్యల కోసం పోరాడేదే ఏఐటియుసి : జిల్లా కార్యదర్శి యాసీన్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: సంఘటిత, అసంఘటిత కార్మిక సమస్యల కోసం ఉద్యమించుటలో ఏఐటియుసి ముందంజలో ఉంటుందని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌డి యాసీన్ అన్నారు. ఆదివారం స్థానిక గుజ్జులు ఎలమందారెడ్డి స్మారక భవనము(సిపిఐ)లో కనిగిరి డివిజన్ పాఠశాలల ఆయా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు వై పుల్లమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే సమస్యల ను పరిష్కరించే వీలుంటుంది అన్నారు. పార్టీలు మారినప్పుడల్లా ఏదో ఒక సాకుతో ఆయాలను తొలగించడం మంచి పద్ధతి కాదన్నారు. అందుకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1920 అక్టోబర్ 31న ఏఐటియు సి ఆవిర్భావించిందని గుర్తు చేశారు. ఇందుకు అనుబంధంగా ఎన్నో కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయ న్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ నెలల వేతనాలు అందేలా ప్రభుత్వంపై యూనియన్ ఆధ్వర్యంలో ఒత్తిడి పెంచుతామన్నారు. పేద ప్రజల పక్షాన, కార్మికుల హక్కుల కోసం ఉద్యమించుటలో ఏ ఐ టియు సి ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరావు, ఏపీ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిగినం వెంకటేశ్వర్లు, పివి కొండయ్యలు మాట్లాడారు. పలు ప్రభుత్వపాఠశాలల ఆయాలు పాల్గొన్నారు.

# పోలేరమ్మ మొక్కుబడిలో ఎమ్మెల్యే చంద్రశేఖర్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల అగ్రహారం గ్రామంలో దండా సుబ్బారెడ్డి వారి పోలేరమ్మ మొక్కుబడి కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సన్నీ



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల వైసీపీ అధ్యక్షులు చిన్ని పూర్ణచంద్రరావు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ ఛైర్పర్సన్ తనయుడు యువనాయకులు గర్నెపూడి రవిచందు(సన్నీ) నూతన వధువరులను ఆశీర్వదించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మ వారికి భక్తులు విశే షాలంకరణ చేశారు అమ్మ వారిని వివిధ రకాల పూలతో శోభాయ మానంగా అలం కరించారు దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివా రం నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలం కరణ చేస్తుంటారు. దేవాలయం మొత్తం వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. ఇటీవల జరిగిన అమ్మ వారి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన భారీ అన్నదానానికి హరీష్ భారీ విరాళాన్ని దేవస్థానం ఈవోకు అందజేశారు.

## పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు ఎమ్మెల్యే ఎన్డీఏ కూటమి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ ప్రకాశము జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణ టీడీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆయుష్ మంత్రిత్వశాఖ సలహా కమిటీ సభ్యుడిగా తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన సలహా కమిటీలో లోక్సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు శాశ్వత ప్రత్యేక ఆహ్వానిత సభ్యుడిగా నియమించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ మేరకు నోటిఫికేషన్ లో పేర్కొంది. ఈ కమిటీకి ఆయుష్ మంత్రిత్వ శాఖ స్వతంత్ర బాధ్యతల మంత్రి ప్రతాప్ రావు గణపతిరావు జాధవ్ అధ్యక్షత వహిస్తారు. ఎంపీ కృష్ణప్రసాద్ ఆయుష్ మంత్రిత్వ శాఖ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ నియామకం ద్వారా ఆయుర్వేదం, యోగా, నాచరోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి సాంప్రదాయ వైద్య విధానాల ప్రోత్సాహంలో పాలుపంచుకోనున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, వాటి ప్రభావంతో ఈనెల 26 నుండి 29 వరకు కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రభావంతో తీర ప్రాంతాలలో 40 నుండి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

# మహానాడు ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడును ఘనంగా నిర్వహించాలని మంత్రులు స్పష్టం చేశారు. ఈమేరకు కడప ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంత్రులు అచ్చెన్నా యుడు, నారాయణ, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్య ంలో మహానాడు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, ప్రజలు హాజరవుతున్న దృష్ట్యా వారికి రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా 3 రోజులు పాటు జరిగే మహానాడుకు కావల సిన రవాణా సౌకర్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలి పారు. చివరి రోజు బహిరంగ సభకు 5 లక్షల మంది రానున్న దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాయకులు సంబంధిత అధికారులకు సూచించారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం, మార్కాపురం నందు తేదీ: 24-05-2025న వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో విద్యార్థులచే కథలు చెప్పించుట, పుస్తకములు చదివించుట, చిత్రలేఖనం, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేతివ్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులకు చేతివ్రత సామాగ్రి ఉచితంగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి.వి.రామకృష్ణారావు, ఉపాధ్యా యులు ఒ.రవి శేఖర్ రెడ్డి, తోట శ్రీనివాసరావు, సిహెచ్. తిరుపాలయ్య హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ పాల్గొనడం జరిగినది. లయన్స్ క్లబ్ ప్రాముఖ్యత గురించి, చేతి వ్రాత ప్రాముఖ్యత గురించి, గ్రంథాలయం వలన ఉపయోగాలు గురించి, వేసవి విజ్ఞాన తరగతుల గురించి వివరించారు. ఈ వేసవి సెలవలలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయో గించుకొనవలసినదిగా గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 23 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు సాయంత్రం నాలుగు గంటలకు కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో కడప మహానాడు వెళ్ళుటకు కనిగిరి నియోజకవర్గం పరిశీలకులు షావలి దేవదత్ అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం నిర్వహించబడును. ఈ సమావేశానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరుకానున్నారు. మండల పరిధిలోని కెఎస్ఎస్, బూత్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, కస్టర్ ఇంచార్జ్, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మండల పార్టీ, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు నేడు సాయంత్రం 4:00 గంటలకు కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌కు రావలసినదిగా హనుమంతుని పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరుగు మహానాడుకు వెళ్లే కార్యకర్తల లిస్ట్ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులకు వారి పేరు సెల్ నెంబర్ సభ్యత్వ నెంబర్ రాసి లిస్టు పెట్టగలరని బస్ సౌకర్యం కలదన్నారు.



## నాగేంద్రబాబుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కనపర్తి నాగేంద్రబాబుకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ రూ 41,650లు పంపిణీ. వేమూరు నియోజకవర్గం శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదగా రిలీఫ్ ఫండ్ చెక్కును కనపర్తి నాగేంద్ర బాబుకు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు, భట్టిప్రోలు టౌన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 23,50,817 లక్షల రూపాయల చెక్కులను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నూతనకమిటి ఎన్నిక



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశీస్సులతో యర్రగొం డపాలెం గ్రామ పంచాయతీ నూతన కమిటీని టీడీపీ అధిష్టానం ప్రకటిం చింది. యర్రగొండపాలెం నూతన క్లస్టర్ ఇంచార్జ్‌గా షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్)ను, పట్టణ నూతన అధ్యక్షులుగా పెరుమాళ్ల మల్లికా ర్జున రావు, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్ (పూల సుబ్బయ్య)ని నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు లోని టీ ఎమ్ రావు ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీ య సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరం లో పదవ తరగతి చదువుతు కున్న వారంతా కలుసుకున్నారు. అలనాటి తీయని స్మృతులు నెమరువేసుకు న్నారు. పదవ తరగతి చదువుతున్న రోజుల ను జ్ఞప్తికి తెచ్చుకోవడం మరపురాని తీపి కబుర్లు తో మై మరచిపోయారు. ఆనాటి తమ గురువులను ఘనంగా సన్మానిం చారు. వారితో కలిసి గ్రూప్ ఫోటో తీయిం చుకుని మైమరచి పోయా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సీహెచ్ రామకోటేశ్వరరావు, కరస్పాండెంట్ మల్లిఖార్జునరావు,పలువురు ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసిలకు అండగా కూటమి ప్రభుత్వం: మాజీ చైర్మన్ కనకాచారి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరం పదో తరగతి ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థి విద్యార్థులు పదవ తరగతిలో నందూరి వెంకట నాగ సాయి కీర్తన 594 మార్కులు సాధించగా, 500పైన మార్పులు సాధించిన 60మంది విద్యార్థులను, ఇంటర్‌లో ఆకుమల్ల తిరుమల సాయి దీప్తి 975 మార్కులు సాధించినందున వీరితోపాటు 850 మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులను ఐ.ఐ.టీ నెట్ ఐ ఐఐటిలో గతంలో సీట్లు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులు మొత్తం 80 మంది విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి జ్యోతి ప్రజ్వల చేసి మాట్లాడుతూ సేవా కార్యక్రమం చేయడంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహి బహుమతులుకి రూ.1,10,000లు అందచేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డేటిపల్లి రామాచారి, అద్దంకి వెంకట అజయ్ కుమార్, సామంతపూడి నాగేశ్వరరావు, కడియాల సుబ్బారావు, ఈదుమూడి రవి ప్రసాద్, ఈదుమూడి ప్రసాదు, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు రాచర్ల వెంకట రాజశేఖర్, గుత్తికొండ కళ్యాణ్, తువ్వపాటి జనార్ధనాచారి పాల్గొని ప్రసంగించారు.

# వైభవంగా గంగమ్మతల్లికి పొంగళ్ళు, పూజలు

## వేలాదిమంది భక్తులకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోగల శ్రీగంగమ్మతల్లి దేవస్థానం తిరునాళ్ళ ఉత్సవాల సందర్భంగా చివరిరోజు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యం సమర్పించి మొక్కుబడులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం అర్చన పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలు నిమ్మకాయల దండలతో అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది మహిళలు పొంగళ్ళు పెట్టుకుని మేళతాళాలు తప్పెట్లు వాయిద్యాలు బాణసంచా పేలుళ్ళమధ్య దేవస్థానం ఆవరణలో ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పలువురు భక్తులు గంగమ్మతల్లికి పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణ వేలాదిమంది భక్తులతో సందడి నెలకొనగా దేవస్థానం తరపున మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో సిఎస్ పురం పట్టణం పరిసరగ్రామాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం గంగమ్మ తల్లికి పూసలబండ్లు కట్టుకుని మొక్కుబడులు చెల్లించుకుని పూజలుచేశారు. గంగమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలుగ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన చెవిరెడ్డి, బూచేపల్లి



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేక కష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలబడాలనే ధ్యేయంతో ఈనెల 28న పొదిలి పొగాకు బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా హెలిపాడ్ కోసం స్థానిక దర్శి రోడ్డులోని ఎస్వి పెట్రోల్ బంక్ ఎదురుగల స్థలాన్ని అధికారులతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

### మారెళ్ళలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు - 85 మద్యం సీసాలు స్వాధీనం



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలములోని మారెళ్ళ గ్రామములో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న ప్రసన్నాంజనేయులు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 74 మద్యం సీసాలు, 11 బీరు సీసాలను, మొత్తం 85 సీసాలు స్వాధీనం ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్‌కు పంపినట్లు ఎక్సైజ్ సీఐ కే.శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడులలో ఒంగోలు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐలు మౌలాలి, రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసరావు హెచ్చరించారు.

## బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా 25న భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతంగా పూర్తయింది. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో భగత్ సింగ్ బ్లడ్ డోర్స్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని రక్త దానాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి జి దేవరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా ఏ సమయంలోనైనా చీమకుర్తి మరియు పరిసర ప్రాంతాలలో బ్లడ్ అవసరమైన వారికి రక్త దానం చేయడంలో భగత్ సింగ్ బ్లడ్ డొనేట్ క్లబ్ సభ్యులందరూ ముందుంటాను అన్నారు. రక్తదానం చేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె వి వి రాష్ట్ర నాయకులు మురళీధర్ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి. జోహార్ గారు జెవివి జిల్లా నాయకులు భాస్కర్, జయప్రకాష్ జెవివి మండల నాయకులు ఆంజనేయులు, చలువాది రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. దేవరాజు సిఐటియు మండల కార్యదర్శి పి. ఆంజనేయులు కెవిపిఎస్ మండల నాయకులు టి. రామారావు డివైఎఫ్ఐ మండల నాయకులు వాసు బాబు. బ్లడ్ బ్యాంక్ సభ్యులు ఏ విజయ్, ఏసుబాబు పాల్గొన్నారు.




## రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పొదిలి, మేజర్‌న్యూస్: ఎండిఎం ఆపరేటర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక అమ్మవారి శాల వీధిలోని గొల్ల వెంకటరత్నం రేషన్ షాప్ వద్ద రాష్ట్ర డీలర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ గౌస్‌బాషా ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ ఎండిఎం ఆపరేటర్ వ్యవస్థను రద్దుచేసి రేషన్ డీలర్ల ద్వారానే నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వారు ఈసందర్భంగా ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, సెక్రటరీ గొల్ల వెంకటరత్నం, డీలర్లు మట్టా నరసింహారావు, షేక్ మస్తాన్‌వలీ, కాశిరెడ్డి, అంజిరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిల్, సింహాద్రి, టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టిడిపి నాయకులు మద్దిరాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కుమ్మరి పాలెంలో పెరిదీపి గ్రామానికి చెందిన కాలే మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంకటరమణ హాస్పటల్ వారిచే కొండేపిలో భారీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుని కొండపి మండల తెలుగుదేశం నాయకులు గొర్రెపాటి రామయ్య చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్లు వెంకటరమణ హాస్పటల్ అధినేత న్యూరాలజిస్ట్ సుధాకర్ చంద్రశేఖరరావు, జనరల్ డాక్టర్ రామారావు డాక్టర్ సీతారామయ్య, కంటి వైద్యనిపుణులు సుబ్రహ్మణ్యేశ్వరి పాల్గొన్నారు. ఈవైద్యశిబిరంలో మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి సూమారు 200మంది వచ్చినట్లు వారు తెలిపారు. ఈమెడికల్ క్యాంపులో వైద్య పరిక్షలకు నిర్వహించిన వారికి వెంకటరమణ హాస్పటల్లో అతి తక్కువ రేట్లకి వైద్య సేవలు అందిస్తామని హాస్పటల్ అధినేత చంద్రశేఖరరావు తెలిపారు. ఈక్యాంపులో కొండపి మండల తెలుగుదేశం నాయకులు గొర్రెపాటి రామయ్య, సుబ్బరామయ్య,రామ్మూర్తి నాయుడు, వసంతరావు, గోగినేని మోహన్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసిలో 'ఏ' సర్టిఫికేట్ పొందిన దివ్యశ్రీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సజ్జా దివ్యశ్రీ పదవ తరగతిలో 596 మార్కులతో బాపట్ల జిల్లాలో టాపర్‌గా నిలవడమే కాకుండా, 23 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి చీరాల వారి ఆధ్వర్యంలో ఎన్.సి.సిలో 'ఏ' సర్టిఫికెట్ నందు 'ఏ' గ్రేడ్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల ఎన్‌సిసి ఆఫీసర్లు దివ్యశ్రీని మెమొంటోతో అభినందించడం జరిగింది. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పందిళ్ళపల్లి హైస్కూల్ కు చెందిన 25 మంది విద్యార్థులు 500, అంతకు పైగా మార్కులు సాధించి ఎన్.సి.సి.లో 'ఏ' సర్టిఫికెట్ లో 'ఏ' గ్రేడ్ సాధించడం కూడా విశేషం. మొత్తం 9, 10 తరగతులకు చెందిన 56 మంది పరీక్షలకు హాజరుకాగా, 56 మంది ఏ' సర్టిఫికెట్లు పొందడం జరిగింది. భవిష్యత్తులో ఈ సర్టిఫికెట్లు ఉన్నత విద్యలో ప్రవేశానికే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో కూడా ఉపయోగపడతాయని పందిళ్ళపల్లి హైస్కూల్ ఎన్.సి.సి ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# రాజకీయ ఉనికి కోసమే జగన్ తాపత్రయం

దర్శి, మేజర్‌న్యూస్: రాజకీయ ఉనికి కోసం జగన్మోహన్ రెడ్డి తాపత్రయ పడుతున్నారని టిడిపి నేతలు ఎద్దేవా చేశారు. పొగాకు రైతులు అడ్డుపెట్టుకొని ఉనికి కాపాడుకునేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని టిడిపి నేతలు అన్నారు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పొగాకు రైతుల సమస్యల గురించి నారా చంద్రబాబు నాయుడుకు తెలియజేశారని అన్నారు. విషయం తెలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి పొగాకు కంపెనీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పొగాకు కొనుగోలు చేయాల్సిందేనని అన్నారు అందులో భాగంగా పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కొంత నిధిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అందులో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కే అచ్చం నాయుడు జిల్లాలో పర్యటించి అధికారు టొబాకో కంపెనీ ప్రజలతో మాట్లాడటం జరిగింది అన్నారు



దొంగ దీక్షలు పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడని టిడిపి నేతలు అన్నారు ఐదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏం చేశారని దర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిన్ననే పరుచూరి శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు సమక్షంలో మంత్రులు రవికుమార్ అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ అదే విధంగా పొగాకు రైతులతో పొగాకు కంపెనీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఏ రైతుకు అన్యాయం జరగకుండా చివరి వరకు పొగాకు ఉన్న రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఆయన దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించండి, ఆదరించండి ప్రజల కోసం పనిచేయండి అంతేగాని

### పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజల మధ్య చిచ్చు పెట్టొద్దు ఎన్నికల వరకే రాజకీయాలని మా నాయకులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ యువ నాయకులు లలిత్ సాగర్ ఇప్పటికే చెప్పి ఉన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నీటిసంగం అధ్యక్షులు ఎలుగొండరెడ్డి, క్లస్టర్ నారపుశెట్టి మధు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, జూపల్లి కోటేశ్వర రావు, పసుపుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, కల్లూరి సుబ్బు, వెంకట నారాయణ, మాగం సుబ్బారావు, వివిద హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మూడువేల మందికి అన్నసంతర్పణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని జరుగుతున్న గ్రామ దేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. పెద్దింటమ్మ తల్లి,మహాలక్ష్మమ్మ



అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చారు.భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరెలకు వేలం పాట నిర్వహించి పాడుకొన్న వారికి చీరెలను అందజేశారు.భక్తులకు మహా అన్న సంతర్పణ కార్యక్రమ మం నిర్వహించారు.ఈ సందర్భంగా మాడా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో గ్రామదేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులు వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుంటా రత్నబాబు, సూరినేని మురలీకృష్ణ, మర్రి అశోక్,గరిగంటి శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, తాండ్ర శ్రీనివాసరావు,తోట ఏసురాజు,ఏమినేని తిరుపతయ్య,సోమా శేషయ్య,దొడ్డా వెంకట రామారావు,డెంకేన రామారావు,బీసాబత్తుని వెంకటేశ్వర్లు,ఇక్కుర్తి నాగఅంజనేయులు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా షేక్.రజియా సుల్తానా బాధ్యతలు




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎస్సైగా షేక్ రజియా సుల్తానా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై బి.శ్రీకాంత్ మెడికల్ లీవ్‌పై వెళ్లారు. కాగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు ఎస్సై రజియా సుల్తానా ఆదివారం నాగులుప్పలపాడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె జరుగుమల్లి, దిశా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక స్పందన సెల్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రజియా సుల్తానా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో పెండ్లీ పోలీసింగ్ కు పెద్దపీట వేస్తామన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలపై ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. మండల ప్రజల ప్రశాంతతకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. అంతేకాకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## టిడిపి పామూరు పట్టణ కమిటీకి సన్మానం

**- సన్మానించిన పువ్వాడి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి సంస్థాగత ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన టిడిపి పట్టణ నేతలను తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సన్మానించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మోబిన మౌలాలి, తోట రవికుమార్, కొండా నరసింహులు, ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పామూరు పట్టణ టిడిపి కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు,ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నోస్సం నాగేంద్ర చారి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంట నరసింహారావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు,యూనిట్ ఇంఛార్జిస్, షేక్ గౌస్ బాషా, గోళ్ళ వీరబాబు, పాయల తిరపతయ్య, సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ హుస్సేన్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గూడవల్లి గ్రామంలో వేచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి రోహిణి దంపతులు స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు దంపతు లను పూర్ణ కుంభంతో స్వాగతం పలికి దేవాలయంలోకి ఆహ్వానించారు. వేద పండితులు అంగరంగ వైభవంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం దంపతుల చేత నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉరుములు, మెరుపులకు ఎలక్ట్రికల్ సామాన్లు ధ్వంసం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పలు ఇళ్లల్లోనే ఎలక్ట్రికల్ సామాన్లు దగ్ధమయ్యాయి. మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామంలో మెరుపుల ప్రభావంతో ఎలక్ట్రికల్ సామాన్లు కాలిపోయాయి. ఆ గ్రామానికి చెందిన తొట్టెంపూడి ధనలక్ష్మి తొట్టెంపూడి శ్రీను పందిరి, ఏసు ఇళ్లల్లో ఉరుములు, మెరుపులు కారణంగా టీవీ, ఫ్రిడ్జ్, ఏసీలు పూర్తిగా కాలిపోయాయి. ఎలక్ట్రికల్ వైరు కూడా కాలిపోయింది. సుమారు రెండు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు.



## మహిళ మెడలో బంగారం చోరి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామంలో ఎస్సీ కాలనీ చెందిన గౌడ పేరు నిర్మల తన ఇంటిలో బయట నిద్రిస్తున్న సమయంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుడంగలు ఆరుబయట నిద్రిస్తున్న గౌడ పేరు నిర్మల మెడలో ఉన్న బంగారు తాడును అపహరించినట్టు స్థానికులు తెలిపారు. ఈ సంఘటన సుమారు మూడు గంటల సమయమున జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సుమారు రెండు లక్షలు బంగారం విలువ ఉంటుందని చెబుతు న్నారు. అయితే ప్రస్తుతం వేసవికాలంలో ఆరుబయట ప్రజలు నిద్రిస్తున్న సమయంలో ఈ సంఘటన జరగట ంతో దావగూడూరు గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే గౌడ పేరు నిర్మల తన మెడలో గుర్తు తెలియని దుండగులు బంగారు తాడును లాక్కునిపో యారని విషయాన్ని జరుగుమల్లి పోలీసులకు సమాచారం అందించినట్టు స్థానికులు తెలిపారు.



## దాదిరెడ్డిపల్లిలో పోలేరమ్మకు పొంగళ్ళు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మకు ఆదివారం గ్రామస్తులు సాంప్రదాయ బద్దంగా పోలేరమ్మకు పొంగళ్ళు పెట్టారు. ఆలయాన్ని శుభ్రపరిచి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.

## మండల స్థాయిలో గ్రీవెన్స్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు, ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయాలు, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అర్జీదారులు ఆన్ లైన్ ద్వారా వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే వారి అర్జీల నమోదు, అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఏపీ మెగా డిఎస్సీ సబ్జెక్టు రివిజన్ మొదలు పెడదామా..?

**పోటీపరీక్షలకి సంవత్సరాలపాటు విపరీతంగా చదవటమే కాదు ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా అవసరం. ఈ రివిజన్ ఎగ్జామ్ తేదీకి ఓ 20 రోజుల ముందు నుండి చేయడం ప్రారంభించాలి.**

నెల లేదా రెండు నెలల నుండి అంటే అది రివిజన్ అవ్వదు. రెండవసారి చదవటం అవుతుంది. ఉదాహరణకి వచ్చే నెల అంటే జూన్ 6వ తేదీ నుండి డిఎస్సీ పరీక్షలు ప్రారంభమవు తాయి. ఈ రోజు బుధవారం. ఇరవైవ తేదీ, ఇంకా ఖచ్చితంగా పరీక్షలు 15 రోజులకి ప్రారంభమవుతాయి. ఇప్పుడు ఎవరైనా రివిజన్‌లోనే ఉండాలి. కొత్తగా చదవకూడదు. చదివినా ఎక్కదు. ఇప్పుడు రివిజన్‌లో ఉన్నవారే జాబ్ కొడతారు. ఇది కాదనలేని సత్యం.

**రివిజన్ ఎలా చేయాలి ...**

మళ్ళీ ఇక్కడ ఇంకో చిక్కు ఉంది. రివిజన్ అంటే పర్టిక్యులర్‌గా డిఎస్సీ లాంటి పరీక్షలకి వచ్చినప్పుడు చాలా సిలబస్ ఉంటుంది. కనుక కోర్ ఏరియాలే రివిజన్ చేయాలి. ఉదాహరణకు ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. ఇదే డిఎస్సీ పరీక్షల్లో కోర్ ఏరియా ఒక్కోసారి రివిజన్ చేస్తున్నప్పుడు మళ్ళీ సబ్జెక్ట్ కొత్తగా అనిపిస్తుంది. గుర్తులేనట్టు కూడా అనిపిస్తుంది. కానీ కంగారు పడవద్దు. ఇంతకు ముందు మీరు చదివింది మీ మెదడులో భద్రంగానే ఉంది. అవసరం అయినపుడు అది ఎగ్జాం సెంటర్‌లో గుర్తుకు వస్తుంది. కనుక ఒకసారి అలా అలా చూసుకోండి. దీనినే మనం అసంకల్పిత చర్య అనవచ్చునేమో.

రివిజన్ దశలో మీరు మానశికంగా కీలకంగా ఉండాలి. దేన్నీ మైండ్‌కి తగిలించుకోవద్దు. ఉన్నవి కొద్ది రోజులే. కనక కాస్త ఓపిక పట్టండి.

**సొంత నోట్సు ప్రయోజనకరం -**

చాలామంది ఉద్యోగ విజేతలు కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకుంటారు. ఇలా రాసుకుంటే కనక ఇది మంచి పని. మీరు ఏవైతే కీలకం అనుకుని రాసుకుంటారో అవే పరీక్షలో ఎక్కువగా తగిలే అవకాశాలుంటాయి. రివిజన్ చేసేటప్పుడు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఇలాంటి షార్ట్ నోట్సుల వల్ల బహుళ ప్రయోజనాలుంటాయి. మీరు చదివిన అనంతమైన హద్దులు లేని పాఠాలకి చెందిన సారమే ఈ షార్టు నోట్సులు. వీటిని చివరి పదిహేను లేదా ఇరవై రోజులకి రివిజన్ చేసుకోవాలి.

**కంటెంట్‌లో ఎక్కువగా ప్రత్యక్ష ప్రశ్నలు ....**

డిఎస్సీ సబ్జక్టుల కంటెంట్‌లో అడిగే ప్రశ్నలు చాలా వరకు ప్రత్యక్ష ప్రశ్నలే ఉంటున్నాయి. ఉదాహరణకు స్కూలు అసిస్టెంట్ సోషల్‌లో భూగోళశాస్త్రం, చరిత్ర, పాలిటిక్స్, ఎకనామిక్స్‌లలో అడిగేవన్నీ డైరెక్ట్ ప్రశ్నలే ఉంటున్నాయి. కనుక మీరు గతంలో వీటి కంటెంట్ చదివి ఉన్నారు. కనుక ఇక రివిజన్‌లో మల్టిబుల్ ప్రశ్నలకి లేదా వన్‌వోర్డ్ ప్రశ్నల ప్రిపరేషన్‌కి వెళ్ళిపోవచ్చు. అంటే నేను అంటాను, ఆబ్జెక్టివ్ చదవవచ్చు. మీరు ఇంతకు ముందు కాన్సెప్ట్ కంటెంట్ చదివి ఉన్నారు. కనుక దాని బేస్‌పై ఆబ్జెక్టివ్ ప్రశ్నలు - జవాబులు చదవవచ్చును. మనసు పెట్టి చదువుతూ పోతే మీకే తెలుస్తుంది. ఏ ప్రశ్న రావచ్చు, ఏది రాదు అనేది. మాగ్జిమమ్ మీ సిక్త్‌సెన్స్ చెప్పేస్తుంది. కనక రివిజన్‌లో ఇంకో పద్ధతి ఆబ్జెక్టివ్ బిట్లను చదివేయడం ప్రయోజనం కాగలదు.

**రివిజన్‌లో భయాందోళనలు వద్దు -**

ఇంతకు ముందే మీకు నేను చెప్పినట్లు రివిజన్‌లో కొత్త టాపిక్‌లను తీసుకొని చింతించవద్దు. భయాందోళనకు లోనుకావద్దు. మీరు జాబ్‌ని సాధించగలిగిన బలమైన టాపిక్‌లనే రివిజన్ లిస్టులో చేర్చుకోండి. ఓవర్ థింకింగ్ మిమ్ములను ముంచేస్తుంది. మీ ప్రయత్నం మీరు చేశారు. లోపం లేకుండా మీ ప్రిపరేషన్ జరిగింది. కనక మీకు నేటితో ఇప్పుడు పదిహేను రోజులున్నాయి. కనక వీటిని విజయవంతంగా వినియోగించండి.

సమతుల ఆహారం తినండి. సరైన నిద్రపోండి. ఈ పదిహేను రోజులు నోరుకట్టు కోవాలి. ఏదిపడితే అది తినవద్దు. ఎక్కడికి పడితే అక్కడికి వెళ్ళవద్దు. ఎందుకంటే మీకు సమయం లేదు. మీ స్నేహితులతో ముఖ్యంగా బంధువులతో చాలాచాలా తక్కువ మాట్లాడండి. నోటిదాకా వచ్చిన మాటలను కూడా మింగేయండి. మన పరిస్థితి బాగోలేదు. మనకి జాబ్ రావాలి.

**పోటీ పరీక్షలకి సంవత్సరాలపాటు కష్టపడి చదవటమే కాదు, ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా ముఖ్యం. రివిజన్‌లో కోర్ ఏరియాలపై దృష్టి సారించాలి. రివిజన్‌లో కొత్త టాపిక్‌లను చదవకూడదు. ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకోవాలి. ప్రశ్నల సరళినను సరించి ప్రిపేరవ్వాలి. నమూనా ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి. ఈ పదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి... విజయం సాధించండి....**



**మిమ్ములను మీరు నమ్ముకోవాలి ....**

బిలీవింగ్ ఇన్ యువర్‌సెల్ఫ్. చివరి రివిజన్ పీరియడ్‌లో మీరు నమ్మేది మిమ్మల్నే. ఎవరో వచ్చి ఎదో చేయరు. మీ శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉంచండి. మీరు చదివిన సబ్జెక్టుపై నమ్మకం ఉంచండి. సిస్టంపై నమ్మకం ఉంచండి, నాకు జాబ్ రావాలి అనే ఆలోచన బ్యాక్‌డ్రాప్‌లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. ఊహించుకోవాలి. దానికి తగ్గట్టుగా కార్యాచరణను రూపొందించుకోవాలి. రివిజనే కదా అని ఎక్కడపడితే అక్కడ కూర్చొని చదవద్దండి. మంచాలపై పడుకొని కొందరు చదువుతుంటారు. అది కరెక్ట్ కాదు. ఒక కుర్చీలో సౌకర్యంగా కూర్చొని, ఎదురుగా టేబిల్‌ని పెట్టుకొని చదవండి. చదివే భంగిమ కూడా పోటీ పరీక్షల్లో అవసరం.

**రేపటి రివిజన్‌ని ఈరోజే ప్లాన్ చేసుకోవాలి...**

రివిజన్‌పై మీరు గొప్పగా దృష్టి పెట్టాలంటే రేపు రివిజన్ చేయవలసిన టాపిక్‌లను రాత్రి డిసైడ్ చేసుకొని పడుకోవాలి. పొద్దున్నే కన్‌ఫ్యూజన్ లేకుండా, టైమ్ వేస్టు కాకుండా, డైరెక్టుగా సబ్జక్టుకి దిగిపోవచ్చు. ప్లాన్ ఉండాలండి. రివిజన్ చేసేటప్పుడు మధ్య మధ్యలో క్రమం తప్పకుండా బ్రేక్ ఇవ్వండి. మంచినీళ్ళు ఎక్కువగా తాగండి. స్మార్ట్‌ఫోన్‌లు, లాప్‌టాప్‌లు పక్కన పడేయండి. వినడానికి కేటాయించే సమయం తప్ప, కొద్దిపాటి విరామం తప్ప, మిగతా సమయం అంతా మీరు ఈ పదిహేను రోజులు రివిజన్‌కే కేటాయించాలి. ఎందుకంటే మీకు ఉద్యోగం అంటే ఇష్టం కాబట్టి. దీనిపైన ఆధారపడే పెళ్ళి, జీవితం ఉంటాయి కాబట్టి. కనక ఈపదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి. జాగ్రత్తగా రివిజన్ చేయండి. మళ్ళీ చెప్తున్నా, మీ ప్రయత్నం మీరు చేయండి మరియు మీరు చేసే ప్రయత్నాన్ని ప్రకృతి గమనిస్తుంది. అది మీకు సహకరిస్తుంది. మిమ్ములను ఉద్యోగ సింహాసనంపై కూర్చో పెడుతుంది.

**బెస్ట్‌ఆఫ్‌లక్**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏపీ మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్**

దరఖాస్తులకు చివరి తేది: మే 15, 2025

మాక్ టెస్ట్‌లు: మే 20 నుంచి అందుబాటులోకి వస్తాయి.

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: మే 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ఏపీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహిస్తారు.

ప్రాథమిక కీ విడుదల: అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక కీ విడుదల చేస్తారు.

అభ్యంతరాల స్వీకరణ: ఆ తర్వాత 7 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు.

ఫైనల్ కీ: అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత ఫైనల్ కీ విడుదల చేస్తారు.

మెరిట్ జాబితా: ఫైనల్ కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేస్తారు.

**జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1620 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ మే 13వ తేదీ నుంచి ప్రారంభమయింది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://aphc.gov.in చూడొచ్చు.

ఈ పోస్టుల్ని జిల్లాలవారీగా భర్తీ చేయనున్నారు. వీటిలో సబార్డినేట్ పోస్టులు 651 ఉన్నాయి. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 230 ఉన్నాయి. ఏపీ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్లు దాఖలు చేయవచ్చు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు జూన్ 2వ తేదీ వరకు స్వీకరించనున్నారు.

ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగరీ అభ్యర్థులు 800 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ , దివ్యాంగ అభ్యర్థులు 400 రూపాయలు దరఖాస్తు ఫీజు చెల్లించాలి.

ఏపీ కోర్టుల్లోని సబార్డినేట్ పోస్టులకు 7వ తరగతి విద్యార్హత కాగా.. జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ విద్యార్హత. కాపీయిస్ట్, టైపిస్ట్, స్టెనోగ్రాఫర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు ఇంటర్, డిగ్రీ విద్యార్హతతో పాటు సంబంధిత విభాగంలో ఉత్తీర్ణత ఉండాలి. టైపింగ్ తప్పనిసరి. కంప్యూటర్ అనుభవం ఉండాలి. వయస్సు 42 ఏళ్లలోపుండాలి. రిజర్వేషన్ కేటగరీ అభ్యర్థులకు గరిష్టవయసులో మినహాయింపు ఉంటుంది.

రాత పరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది. జనరల్ ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జి విభాగాలలో పరీక్ష ఉంటుంది.

| | |
|---|---|
| మొత్తం ఖాళీలు : | - 1620 |
| జూనియర్ అసిస్టెంట్ | - 230 |
| ఆఫీస్ సబార్డినేట్ | - 651 |
| ప్రాసెస్ సర్వర్ | - 164 |
| రికార్డ్ అసిస్టెంట్ | - 24 |
| కాపీయిస్ట్ | - 193 |
| ఎగ్జామినర్ | - 32 |
| ఫీల్డ్ అసిస్టెంట్ | - 56 |
| టైపిస్ట్ | - 162 |
| స్టెనోగ్రాఫర్ | - 80 |
| డ్రైవర్ | - 28 |

**ఆంధ్రప్రదేశ్‌లో హెూంగార్డ్ పోస్టుల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ సీఐడీవిభాగంలో 28 హెూంగార్డు పోస్టుల భర్తీకి పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మహిళా, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉండాలి. పురుష అభ్యర్థులు 160, మహిళా అభ్యర్థులు 150 సెం.మీ.. ఎత్తు ఉండాలి. ఎస్‌టీ మహిళలకు 5 సెం.మీ సడలింపు ఉంటుంది. దరఖాస్తుదారులకు కంప్యూటర్ పరిజ్ఞానం, లైట్, హెవీ మోటారు వాహన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఏపీ పోలీస్ సీఐడీ వెబ్‌సైట్ https://cid.appolice. gov.in/ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు కంప్యూటర్, టైపింగ్, డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి తుది ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం 94407 00860 నంబర్‌కు ఆఫీసు పనివేళల్లో సంప్రదించవచ్చు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



**వీరభద్రాపురంలో సీతారాముల కళ్యాణం నిర్వహించిన పువ్వాడి రామకృష్ణ దంపతులు**



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రాములవారి దేవస్థానం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షులు స్వర్గీయ పువ్వాడి రాధాకృష్ణ కుమారుడు టిడిపి యువ నాయకుడు పువ్వాడి రామకృష్ణ – రజని దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించగా సీతారాముల ఉత్సవమూర్తులకు అర్చకులు చిమట కార్తీక్ కళ్యాణం నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు, అన్నదానం నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామోత్సవాన్ని డప్పుల వాయిద్యాల మధ్య నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు( బిల్డర్), పువ్వాడి రామారావు, పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి చినలక్ష్మయ్య, గొడుగులూరి మహాలక్ష్మయ్య, పువ్వాడి రజని, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి జయమ్మ, పువ్వాడి రజని, పువ్వాడి నాగమణి,బొల్లా నరసింహారావు, యిర్రి కోటిరెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, ధనింకుల రవి, గోళ్ళ వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), నొస్సం నాగేంద్ర చారి, పుల్లయ్య చంద్రమోహన్, భాస్కర్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి

**సిపిఐ రైతు సంఘ నాయకులు శ్రీనివాస్**



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నిత్యం కూలీలకు పని కల్పించి కుటుంబ సభ్యులతో పాటు రైతు కూలీ మాదిరి పనిచేసే పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల గ్రామాలు వదిలి వలస మార్గం పట్టే పరిస్థితి ఏర్పడిందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ సిపిఐ రైతు సంఘ నాయకుడు డి.శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. త్రిపురాంతకంలో తనను కలిసిన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు ఎరువులు పెరిగిన ధరలను నియంత్రించడంలో విఫలమయ్యారన్నారు. రైతు పండించిన మిర్చి పత్తి మొక్కజొన్న, మినుము పెసర లాంటి పంటలు అంతంత మాత్రమే దిగుబడి వచ్చి రైతులు నానాఅవస్థలు పడుతున్నారు.వచ్చిన దిగుబడికి తగిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించినందున బ్యాంకు ల్లో రుణాలు తీరక కుటుంబ అవసరాలకు తగిన విధంగా విద్య వైద్యం, ఆరోగ్యంకుటుంబ సంక్షేమం కోసం డబ్బులు లేక ఆర్థికసంక్షోభంలో ఇరుక్కుపోయి రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నెరవేర్చి రైతులు ఆదుకోకపోతే రైతులు ఆత్మహత్యల పాలవుతారన్నారు. రైతు సమస్యలను పరిష్కరించి ఉచితంగా విత్తనాలను పంపిణీ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



## టిడిపి మహానాడు విజయవంతం చేయాలి : శ్యావల దేవదత్

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కడపలో నిర్వహించనున్న తెలుగుదేశం మహానాడుకు నియోజకవర్గ పరిధిలో అన్నిమండలాల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు టిడిపి కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ మొబిలైజేషన్ ఇంచార్జి, రాష్ట్రఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శ్యావలదేవదత్ కోరారు. ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో మహానాడును విజయవంతం చేయడానికి అవసరమైన ప్రణాళిక గురించి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడును విజయవంతం చేయడానికి నియోజకవర్గ పరిధిలోని టిడిపి శ్రేణులు సమన్వయంతో దిగ్విజయం చేయడానికి కృషిచేయాలని మూడురోజుల పాటు నిర్వహించే తెలుగుదేశం కుటుంబసభ్యుల పండుగ మహానాడు అని అన్నారు. మండలాల నాయకులు సమావేశమై ప్రణాళిక రూపొందించుకుని భారీగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని దేవదత్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, సి.ఎస్.పురం, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు గుంటిమడుగు శ్రీనివాస్ వర్మ, బత్తుల వెంకటాద్రి, చీకటి వెంకట సుబ్బయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారి ప్రతిష్టలో కడియాల లలిత్ సాగర్

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో ఆదివారం పోలేరమ్మ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనతో పాటు దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు మోడీ అంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, ఎర్రబాలెం గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అంకాళమ్మ తిరునాళ్ళలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో నిర్వహించిన అంకాళమ్మ తిరునాళ్ల కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామస్థులు, నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ఓబుల్ రెడ్డి, బలగాని నరసింహులు, రామచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తాటిపర్తి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయిన ముక్కుల గ్రామంలో కోడి వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యక్కంటి మల్లారెడ్డి, అల్లు భూపాల్ రెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, లాలూ నాయక్, మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సివియన్‌లో ఉచిత వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సీవిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్, ఆస్టర్ రమేష్ నల్లూరి సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం క్లబ్‌లో నిర్వహించారు. 200 మందికిపైగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శివకృష్ణ నువ్వుల డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ జహాంగీర్ సుల్తాన్, డాక్టర్ స్నేహప్రియ నల్లూరి, డాక్టర్ శ్రీచరణ్ చాగంటిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్వాసకోశ వైదనిపుణులు డా.జహంగీర్ సుల్తాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోవిడ్ వేరియంటేషన్ గురించి ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇది ప్రమాదకరమైనది కాదని, శానిటైజర్స్‌ను వాడుతూ, మాస్కులు ధరిస్తూ జాగ్రత్తగా ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివియన్ రీడింగ్ రూమ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గుర్నాథరావు మాట్లాడుతూ సభ్యుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ ఉపాధ్యక్షులు ఆర్ నితిన్ రాజ్ రెడ్డి కోశాధికారి అరిగ వీరప్రతాప్ సంయుక్త కార్యదర్శి తోట సాయి నవీన్, కార్యవర్గ సభ్యులు కరేటి కిరణ్ బాబు, చక్కా రామకృష్ణారావు జల్లిపల్లి పూర్ణ చంద్రరావు, క్లబ్ మేనేజర్ బి. శివారెడ్డి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలకు ఘన సన్మానం

**సన్మానించిన బొల్లా నరసింహారావు**

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు పట్టణ టిడిపి నేతలను టిడిపి యువ నాయకుడు లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు సన్మానించారు. పట్టణంలోని మహాలక్ష్మి పాల డైరీ ఆవరణలో ఆదివారం టిడిపి పట్టణ మేజర్ పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు యిర్రి కోటిరెడ్డి, కార్యదర్శి నొస్సం నాగేంద్రచారి, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావులు ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల ఉపాధ్యక్షులు మండ్లా రమణయ్య, పోకా వినోద్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

